రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మ దహనం

నకిరేకల్ : కాంగ్రెస్ అధికారంలోకి వస్తే 3గంటల విద్యుత్ ఇస్తామని టీపీసీసీ చీఫ్ రేవంత్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలకు నిరసనగా మంగళవారం పట్టణంలో బీఆర్‌ఎస్ నాయకులు ఆయన దిష్టిబొమ్మను దహనం చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రాచకొండ శ్రీనివాస్, ఆ పార్టీ మండల, పట్టణ అధ్యక్షులు ప్రగడపు నవీన్‌రావు, యల్లపురెడ్డి సైదిరెడ్డి, నాయకులు మాద నగేష్, పెండెం సదానందం, సోమ యాదగిరి, సామ శ్రీనివాస్‌రెడ్డి, రాచకొండ వెంకన్నగౌడ్, రాచకొండ సునీల్, పల్లె విజయ్, పరమేషం, మల్లయ్య, రాజు, గణేష్, అమీర్‌పాష, వలీ తదితరులు పాల్గొన్నారు.

రేవంత్‌రెడ్డి వ్యాఖ్యలు హాస్యాస్పదం

రామగిరి(నల్లగొండ) : రైతాంగానికి ఉచిత విద్యుత్ అవసరం లేదని పీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలు హాస్యాస్పదంగా ఉన్నాయని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రేగట్టె మల్లికార్జున్‌రెడ్డి అన్నారు. మంగళవారం పట్టణంలోని జిల్లా గ్రంథాలయంలో ఆయన మాట్లాడారు. రైతుల పట్ల కాంగ్రెస్ పార్టీ ధోరణి తెలంగాణ ప్రజలకు స్పష్టమైందన్నారు. వెంటనే రేవంత్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్‌కు రైతులు గుణపాఠం చెప్పడం ఖాయమన్నారు.

కేతేపల్లి : తెలంగాణలో రైతులకు 24గంటల ఉచిత విద్యుత్ అవసరం లేదని పీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను నిరసిస్తూ మంగళవారం మండల కేంద్రంలో బీఆర్‌ఎస్ ఆధ్వర్యంలో రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు. కార్యక్రమంలో నకిరేకల్ ఏఎంసీ చైర్మన్ కొప్పుల ప్రదీప్‌రెడ్డి, బీఆర్ ఎస్ మండల అధ్యక్షుడు మారం వెంకట్‌రెడ్డి, ఉపాధ్యక్షుడు బొజ్జ అరవింద్, కొండేటి సైదిరెడ్డి, మాదాసు వెంకన్న, రాములు పాల్గొన్నారు.



నకిరేకల్ : రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు

చిట్యాల : టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి రైతులకు ఉచిత విద్యుత్ అవసరం లేదనే వ్యాఖ్యలు చేశాడని ఆరోపిస్తూ పట్టణంలో మున్సిపల్ చైర్మన్ కోమటి రెడ్డి చినవెంకట్‌రెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రేవంత్‌రెడ్డి రైతులకు క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో పీఏసీఎస్ వైస్ చైర్మన్ మెండె సైదులు, కౌన్సిలర్‌లు బెల్లి సత్తయ్య, కోనేటి కృష్ణ, పట్టణ బీఆర్‌ఎస్ అధ్యక్ష, కార్యదర్శులు పొన్నం లక్ష్మయ్య గౌడ్, జిట్ట చంద్రకాంత్, నాయకులు సైదులు, భిక్షంరెడ్డి, బొందయ్య, నర్సింహ, ప్రవీణ్ పాల్గొన్నారు.



చిట్యాలలో రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేస్తున్న నాయకులు

శాలిగౌరారం : రైతులకు వ్యవసాయ పంటల సాగుకు 24 గంటల ఉచిత విద్యుత్ అవసరంలేదంటూ టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలను నిరసిస్తూ మండల కేంద్రంలో మంగళవారం బీఆర్‌ఎస్ పార్టీ ఆధ్వర్యంలో రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు అయితగోని వెంకన్న, మామిడి సర్వయ్య, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

క్లుప్తంగా

బీఆర్‌ఎస్‌లో పలువురి చేరిక



బీఆర్‌ఎస్‌లో చేరిన వారికి పార్టీ కండువా కప్పుతున్న ఎమ్మెల్యే ప్రభాకర్‌రెడ్డి

చండూరు : మండలం పరిధిలోని చామలపల్లి గ్రామానికి చెందిన బీజేపీ వార్డు సభ్యుడు అలిశెట్టి కొండల్‌యాదవ్‌తో పాటు ఎస్సీ సెల్ మండల ఉపాధ్యక్షుడు గుండెల ప్రతాప్, యూత్ అధ్యక్షుడు నాంపల్లి రమేష్ 30మంది బీజేపీ కార్యకర్తలు ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో హైదరాబాద్‌లో మంగళవారం బీఆర్‌ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారికి ఆయన పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. కార్యక్రమంలో కాటం రవిగౌడ్, వార్డు సభ్యుడు కాటం మల్లయ్య, యాదయ్య, విక్రమాచారి, సాయి, శేఖర్, వెంకటయ్య, ఆంజనేయులు పాల్గొన్నారు.

పాఠశాలకు క్రీడాసామగ్రి బహూకరణ



క్రీడా సామగ్రి అందజేస్తున్న ప్రతినిధులు

చిట్యాల : మండలంలోని వనిపాకల జెడ్పీహెచ్‌ఎస్ పాఠశాలకు దశమి ల్యాబ్స్ పరిశ్రమ యజమాన్యం రూ.15వేల విలువ గల క్రీడా సామగ్రిని ఆ పాఠశాలలో మంగళవారం జరిగిన కార్యక్రమంలో పాఠశాల హెచ్‌ఎం దంతూరి సైదులుగౌడ్‌కు అందజేశారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మేడి లింగమ్మ నర్సింహ, ఉపసర్పంచ్ చాపల సతీష్, ఎస్‌ఎంసీ చైర్మన్ బి.నర్సింహ, వార్డు సభ్యుడు మేడి ఉపేందర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

శానిటరీ కిట్ల పంపిణీ



విద్యార్థులకు శానిటరీ కిట్లు అందజేస్తున్న డాక్టర్ ఇటికాల సింధూర

నల్లగొండ టౌన్ : పట్టణంలోని ప్రభుత్వం బాలికల ఉన్నత పాఠశాలలోని విద్యార్థినులకు మంగళవారం యూత్‌ఫర్ సేవా ఆధ్వర్యంలో రూ.20వేల విలువ గల శానిటరీ కిట్లు, స్కూల్ బ్యాగులకు ఉచితంగా పంపిణీ చేశారు. కార్యక్రమంలో సింధూర ఆస్పత్రి చైర్మన్ డాక్టర్ ఇటికాల సింధూర పాల్గొని విద్యార్థినులకు వ్యక్తిగత పరిశుభ్రత, ఆరోగ్యం, రుతుక్రమంపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో యూత్ ఫర్ సేవా కోఆర్డినేటర్లు మన్నెం వెంకట్, స్వామినాయక్, హెచ్‌ఎం పుష్పలత, ఇసాక్, సరళ, ఉమ పాల్గొన్నారు.

నోట్‌పుస్తకాల అందజేత



పాఠశాలలో నోట్‌పుస్తకాలు, పలకలు అందజేస్తున్న లయన్స్ క్లబ్ సభ్యులు

నకిరేకల్ : మండలంలోని చందుపట్ల బాలికల ప్రాథమిక పాఠశాలలో మంగళవారం నకిరేకల్ నవ్య లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో రూ.30వేల విలువ చేసే నోట్‌పుస్తకాలు, పలకలు, షూ, ఇతర మెటీరియల్‌ను లయన్స్ క్లబ్ అధ్యక్షుడు ఉప్పల వెంకటరమణ, నవ్య క్లబ్ అధ్యక్షురాలు కందాల శోభారెడ్డి పంపిణీ చేశారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్‌ఎం కడారి అనిత, డిస్ట్రిక్ చైర్మన్ బొల్లం కృష్ణమూర్తి, జోన్ చైర్మన్ రావిరాల అశోక్, ఎన్.రాంమోహన్‌రావు, అండెం వెంకటేశ్వర్లు, రమాదేవి, సత్యనారాయణ, మంజుల, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

వైభవంగా కాళిమాత బోనాలు



బోనాల ఊరేగింపులో పాల్గొన్న మహిళలు

కేతేపల్లి : మండలంలోని కొత్తపేట గ్రామంలో కాళిమాత బోనాల ఉత్సవాలను మంగళవారం వైభవంగా నిర్వహించారు. ఆషాఢమాసం పురస్కరించుకుని మహిళలు బోనాలతో ఊరేగింపుగా కాళిమాత ఆలయం వద్దకు చేరుకుని అమ్మవారికి బోనాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. వేడుకల్లో స్థానిక సర్పంచ్ బచ్చు జానకిరాములు, ఎంపీటీసీ బుర్రి యాదవరెడ్డి, ఉపసర్పంచ్ తండు రాములు, పీఏసీఎస్ డైరెక్టర్ సుధాకర్‌రెడ్డి, గ్రామస్తులు పాల్గొన్నారు.

సెల్‌టవర్ నిర్మాణాన్ని నిలిపివేయాలని వినతి

నకిరేకల్ : మున్సిపాలిటీలోని 3వవార్డులో నివాసగృహాల మధ్య ఏర్పాటు చేస్తున్న సెల్ టవర్ పనులు నిలిపివేయాలని ఆవార్డు ప్రజలు మంగళవారం మున్సిపల్ కమిషనర్ బాలాజీకి వినతిపత్రం అందజేశారు. వారిలో చింత శివమూర్తి, బండమీది శంకర్, రాము, మాకం రజనీకాంత్, జానీపాష ఉన్నారు.

కార్మికులు నిబద్ధతతో పనిచేయాలి

నల్లగొండ టూటౌన్ : కార్మికులు నిబద్ధతతో పనిచేయాలని మున్సిపల్ చైర్మన్ మందడి సైదిరెడ్డి అన్నారు. మంగళవారం మున్సిపాలిటీకి చెందిన శేషమ్మగూడెంలోని డంపింగ్‌యార్డును ఆయన సందర్శించి మాట్లాడారు. పట్టణం నుంచి ప్రతి వాహనం రెండు ట్రిపుల చెత్తను తీసుకొచ్చి డంపింగ్‌యార్డులో దిగుమతి చేయాలని సిబ్బందికి సూచించారు. వాహనాల రాకపోకలకు సంబంధించిన రికార్డులను పక్కాగా నిర్వహించాలని, విధుల పట్ల నిర్లక్ష్యం చేస్తే చట్ట ప్రకారం చర్యలు ఉంటాయన్నారు. అనంతరం వర్మికంపోస్ట్, తడి చెత్త, పొడి చెత్తను పరిశీలించి సిబ్బందితో మాట్లాడారు. ఆయన వెంట శానిటరీ ఇన్‌స్పెక్టర్ గడ్డం శ్రీనివాస్, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.



డంపింగ్ యార్డును పరిశీలిస్తున్న మున్సిపల్ చైర్మన్ మందడి సైదిరెడ్డి, అధికారులు

వసతిగృహాల్లో మౌలిక వసతులు కల్పించాలి



సమావేశంలో పాల్గొన్న ఏబీవీపీ నాయకులు

నల్లగొండ టూటౌన్ : జిల్లాలోని వసతిగృహాల్లో కనీస మౌలిక సదుపాయాలు కల్పించాలని ఏబీవీపీ జిల్లా కన్వీనర్ ఆవుల సంపత్‌కుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం పట్టణంలోని ఏబీవీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సంక్షేమ వసతిగృహాలు జైళ్ల కన్నా అధ్వానంగా ఉన్నాయని, 7ఏళ్లుగా మెస్‌చార్జీలు పెంచకపోవడంతో నాణ్యతా ఆహారం ఎలా అందుతుందని ప్రశ్నించారు. రూ.30ల నుంచి రూ.50లకు మూడు పూటలా విద్యార్థులకు భోజనం ఎలా సరిపోతుందన్నారు. వసతిగృహాల్లో ఫ్యాన్లు ఏర్పాటు చేయాలని, విద్యార్థులకు బుక్స్ అందకపోడంతో ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. సమావేశంలో నాయకులు హేమంత్, సాయికిరణ్, ప్రశాంత్, నాంపల్లి మధు, రవిశంకర్, గౌతం, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజలు ఐక్య పోరాటాలకు సిద్ధం కావాలి

నల్లగొండ టౌన్ : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజా, కార్మిక, రైతు వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ప్రజలు ఐక్యపోరాటాలకు సిద్ధం కావాలని సీపీఎం జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి పిలుపునిచ్చారు. మంగళవారం పట్టణంలోని నిర్వహించిన పార్టీ నల్లగొండ నియోజకవర్గ రాజకీయ శిక్షణ తరగతుల్లో ఆయన పాల్గొని మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం ప్రభుత్వరంగ సంస్థలను కార్పొరేట్‌లకు ధారాదత్తం చేస్తుందని విమర్శించారు. పోరాడి సాధించుకుని కార్మిక చట్టాలను మార్చుతూ కార్మికుల హక్కులను కాలరాస్తున్నారని ఆరోపించారు. సీఎం కేసీఆర్ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను విస్మరిస్తున్నారని, పేదలకు ఇళ్లు, ఇళ్ల స్థలాలను ఇవ్వడంలో నిర్లక్ష్యం చేస్తున్నారన్నారు. కార్యక్రమంలో సోమయ్య, మీడియం వెంకటేశ్వర్లు, పాలడుగు నాగార్జున, సయ్యద్‌హాషం, ఎండీ సలీం, సత్తయ్య, నర్సిరెడ్డి, వెంకటరమణారెడ్డి, సైదులు, భిక్షం, సైదులు, శ్రీకర్ పాల్గొన్నారు.



శిక్షణ తరగతుల్లో మాట్లాడుతున్న సుధాకర్‌రెడ్డి

15న జరిగే ప్లీనరీని జయప్రదం చేయాలి

నల్లగొండ టౌన్ : హైదరాబాద్‌లోని ఎల్బీనగర్‌లో ఈనెల 15న నిర్వహించే బీసీల రాజకీయ ప్లీనరీని బీసీలు పాల్గొని జయప్రదం చేయాలని బీసీ యువజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కట్టెకోల దీపేందర్ పిలుపునిచ్చారు. మంగళవారం స్థానికంగా ప్లీనరీ పోస్టర్‌ను ఆయన ఆవిష్కరించి మాట్లాడారు. అన్ని రాజకీయ పార్టీలు బీసీలకు రాజకీయంగా జనాభా ప్రాతిపదికన సీట్లు కేటాయించాలన్నారు. కార్యక్రమంలో బీసీ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వైద్యుల సత్యనారాయణ, గౌరవ సలహాదారు నేలపట్ల సత్యనారాయణ, కార్యదర్శి వెంకటేశ్వర్లు, బోళ్ల నాగరాజు, వెంకటేశ్వర్లు, రమేష్, రాజ్‌కుమార్, రాములు, రవీందర్ పాల్గొన్నారు.

నకిరేకల్ : హైదరాబాద్‌లో ఈనెల 15న నిర్వహించే బీసీ రాజకీయ ప్లీనరీ సభను విజయవంతం చేయాలని కోరుతూ ముద్రించిన ప్రచార పోస్టర్‌ను పట్టణంలో మంగళవారం ఆ సంఘం రాష్ట్ర కార్యదర్శి అరూరీ వెంకటేశ్వర్లు, సంఘం నియోజకవర్గ అధ్యక్షుడు సకినాల రవి ఆవిష్కరించారు. కార్యక్రమంలో సంఘం నాయకులు గోగికార పరమేష్, నక్క రాంబాబేష్, తిరుగుడు రవి, చిలుకూరి లక్ష్మీనర్సింహ, బుచ్చిరాములు, వెంకన్న, నరేష్, సైదులు, తదితరులు ఉన్నారు.



నల్లగొండ టౌన్ : పోస్టర్ ఆవిష్కరిస్తున్న బీసీ సంఘం నాయకులు

భూ పట్టాల పంపిణీ నిలిపివేయాలని వినతి



తహసీల్దార్‌కు వినతిపత్రం అందిస్తున్న కల్వలపల్లి గ్రామస్తులు

మునుగోడు : మండలంలోని కల్వలపల్లి గ్రామంలో పలువురు జీఓ 58కింద దరఖాస్తు చేసుకున్న వారికి ఇచ్చే భూమి పట్టాల పంపిణీని వెంటనే నిలిపివేయాలని ఆ గ్రామానికి చెందిన పలువురు పేదలు మంగళవారం తహసీల్దార్ నరేష్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా గ్రామానికి చెందిన పలువురు మాట్లాడుతూ.. గ్రామంలోని సర్వే నంబర్ 76లోని 5ఎకరాల భూమిని 1998లో ప్రభుత్వం కొనుగోలు చేసి పేదలకు ఇళ్ల స్థలాలు ఇచ్చేందుకు సిద్ధం చేసిందని, ఆ భూమిలో కొందరు అక్రమంగా కబ్జాచేసి దానిని వారి పేరుమీద పట్టా చేసుకునేందుకు ప్రయత్నించి జీఓ 58లో దరఖాస్తు చేసుకున్నారని తెలిపారు. కావున ఆ భూమిని ఏ ఒక్కరికి పట్టాలు చేయకుండా పూర్తిగా నిలిపివేయాలన్నారు. వినతిపత్రం అందించన వారిలో ముత్తమ్మ, సావిత్రమ్మ, సరిత, వి.పార్వతమ్మ, ఏ.సునీత, రేణుక, నిర్మల, జయమ్మ, మంగమ్మ, పద్మ, అనిత, సరిత, సునీత తదితరులు ఉన్నారు.

జీపీ కార్మికులకు కనీస వేతనం ఇవ్వాలి

చండూరు : గ్రామపంచాయతీ ఉద్యోగ కార్మికులకు పీఆర్సీ జీఓ 60ప్రకారం కనీస వేతనం రూ.19వేలు అమలు చేయాలని తెలంగాణ గ్రామపంచాయతీ ఉద్యోగ కార్మిక సంఘాల జేఏసీ చైర్మన్ సీహెచ్ లక్ష్మీనారాయణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జేఏసీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జీపీ కార్మికుల నిరవధిక సమ్మె మంగళవారం 6వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా మండలంలో సమ్మె శిబిరాన్ని ఆయన సందర్శించి సమ్మెకు సంఘీభావం తెలిపి మాట్లాడారు. గ్రామపంచాయతీ కార్మికులకు వెంటనే కనీస వేతనం అమలు చేయాలని, కార్మికులందరినీ రెగ్యులరైజ్ చేయాలని, జీఓ నంబర్ 60 ప్రకారం వేతనాలు పెంచాలని, మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలని, కారోబార్, బిల్ కలెక్టర్‌లకు ప్రత్యేక హోదా కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సీఐటీయూ మండల కన్వీనర్ మొగుదాల వెంకటేశం, కల్లుగీత కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి జెర్రిపోతుల ధనుంజయగౌడ్, గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ జిల్లా సహాయ కార్యదర్శి ఏర్పుల సైదులు, భూనావత్ సురేష్, నాంపల్లి శంకర్, యాదయ్య, లక్ష్మయ్య, అంజమ్మ, పార్వతమ్మ, పుష్పలత పాల్గొన్నారు.

నకిరేకల్ : గ్రామపంచాయతీ కార్మికుల వేతనాలు పెంచి, వారిని రెగ్యులరైజ్ చేయాలని టీపీసీసీ నేత దైద రవీందర్ డిమాండ్ చేశారు. పట్టణంలోని మెయిన్‌సెంటర్‌లో తమ సమస్యల పరిష్కరించాలని పంచాయతీ కార్మికులు చేస్తున్న సమ్మెకు మంగళవారం ఆయన మద్దతు తెలిపి మాట్లాడారు. కార్యక్రమంలో టీపీసీసీ డెలిగేట్ నకిరేకంటి ఏసుపాదం, నాయకులు దుబ్బాక యాదగిరిరెడ్డి, బ్రహ్మదేవర రమేష్, వంగూరి నర్సింహ, సైదులు, శ్రీనివాస్, అబ్దుల్ మజీద్, ధనమ్మ పాల్గొన్నారు.

అంబేద్కర్ విగ్రహానికి వినతి

మునుగోడు : గ్రామపంచాయతీ కార్మికులు చేస్తున్న సమ్మెలో భాగంగా మంగళవారం మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి తమ సమస్యలు పరిష్కరించాలని వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో పంచాయతీ కార్మికులు రెడ్డిమల్ల యాదగిరి, కంభంపాటి లక్ష్మయ్య, జలందర్, లింగయ్య, పెద్దమ్మ, అరుణ, సుజాత, సంధ్యారాణి, వసంత, కమలమ్మ, యాదమ్మ, నాగమణి పాల్గొన్నారు.

చిట్యాల : పట్టణంలో జీపీ (గ్రామ పంచాయతీ) కార్మికులు చేపట్టిన సమ్మెకు మంగళవారం సీపీఎం నాయకులు మద్దతు తెలిపారు. కార్యక్రమంలో సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు అవిశెట్టి శంకరయ్య, మండల కార్యదర్శి అర్రూరి శ్రీనివాస్, సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు నారబోయిన శ్రీనువాసులు, రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యుడు ఐతరాజు నర్సింహ, లడే రాములు, లింగయ్య, బాలమ్మ పాల్గొన్నారు.



చండూరులో మాట్లాడుతున్న లక్ష్మీనారాయణ

గ్రామపంచాయతీ సిబ్బంది వంటావార్పు

నార్కట్‌పల్లి : తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ మండల కేంద్రంలో గ్రామపంచాయతీ కార్మికులు చేపట్టిన సమ్మె ఆరో రోజుకు చేరుకుంది. సమ్మెలో భాగంగా మంగళవారం గ్రామపంచాయతీ సిబ్బంది వంటావార్పు కార్యక్రమం నిర్వహించి నిరసన తెలిపి మాట్లాడారు. కార్యక్రమంలో గ్రామపంచాయతీ సిబ్బంది జేఏసీ జిల్లా కన్వీనర్ కొండ వెంకటయ్య, నరసింహ, ఎండీ షకీల్, శేఖర్, శివశంకర్, ఎల్లయ్య, రమేష్, లింగస్వామి ఉన్నారు.

మర్రిగూడ : గ్రామపంచాయతీ కార్మికులు తమ సమస్యలను పరిష్కరించాలని మండల కేంద్రంలో చేపట్టిన సమ్మె మంగళవారం 6వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా సమ్మెకు సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు చినపాక లక్ష్మీనారాయణ మద్దతు తెలిపి మాట్లాడారు. కార్యక్రమంలో ప్రజానాట్య మండలి జిల్లా అధ్యక్షుడు నాంపల్ల చంద్రమౌళి, సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి ఏర్పుల యాదయ్య, నాయకులు ఊరిపక్క లింగయ్య, పోలెపల్లి ఆరములు, నరసింహ, మంజుల తదితరులు పాల్గొన్నారు.

నాంపల్లి : గ్రామపంచాయతీ కార్మికులను రెగ్యులరైజ్ చేయాలని గ్రామపంచాయతీ ఉద్యోగ కార్మిక సంఘాల జేఏసీ జిల్లా చైర్మన్ లక్ష్మీనారాయణ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని కార్మికుల సమ్మెకు సంఘీభావం తెలిపి మాట్లాడారు. కార్యక్రమంలో నాయకులు నాంపల్లి చంద్రమౌళి, నరేష్, మరియమ్మ, రవి, శివ, యాదగిరి, ఊషయ్య, జైపాల్‌రెడ్డి, సులోచన, ఉన్నారు.

కనగల్ : గ్రామాల్లో పనిచేస్తున్న జీపీ కార్మికులను రెగ్యులరైజ్ చేయాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గడ్డం అనూప్‌రెడ్డి, మాజీ జెడ్పీటీసీ నర్సింగ్ శ్రీనివాస్‌గౌడ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సమస్యలు పరిష్కరించాలని మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయం ఎదుట సమ్మె చేస్తున్న పంచాయతీ కార్మికులకు మద్దతు తెలిపి మాట్లాడారు. కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ నర్సింగ్ సునితాకృష్ణయ్యగౌడ్, కాంగ్రెస్ నాయకులు పెద్దులు, జగతయ్య, గాని నరేష్, పోలె విజయ్‌కుమార్, జీపీ కార్మికుల సంఘం మండల అధ్యక్షుడు జిల్లా విజయ్, కొంగల నర్సింహ, శంకర్, కిరణ్, మంజుల, లింగయ్య, పాండు, తదితరులున్నారు.



నార్కట్‌పల్లి : సమ్మెలో భాగంగా వంటావార్పు చేస్తున్న కార్మికులు



కనగల్ : జీపీ కార్మికులకు సంఘీభావం తెలుపుతున్న కాంగ్రెస్ నాయకులు

కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

కేతేపల్లి : గ్రామపంచాయతీ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించి వారిని ఆదుకోవాలని బీజేపీ దళిత మోర్చా జిల్లా అధ్యక్షుడు గోలి ప్రభాకర్ డిమాండ్ చేశారు. మంగళవారం మండల కేంద్రంలో సమ్మె చేస్తున్న కార్మికులకు బీజేపీ ఆధ్వర్యంలో ఆయన మద్దతు తెలిపి మాట్లాడారు. ఆయన వెంట బీజేపీ జిల్లా ఉపాధ్యక్షురాలు అయితగోని అనిత, నాయకులు జటంగి రాంచంద్రయ్య, నాగయ్య, జటంగి సైదులు, కార్మికులు ఆశీర్వాదం, కోటయ్య, సైదులు, జ్యోతి, శోభ పాల్గొన్నారు.

అధికారుల వేధింపులు అరికట్టాలి

రామగిరి(నల్లగొండ) : గ్రామ పంచాయతీ కార్మికులపై అధికారుల వేధింపులు అరికట్టాలని సీఐటీయూ తిప్పర్తి మండల కన్వీనర్ భీమగాని గణేష్ అన్నారు. మంగళవారం తిప్పర్తిలో ఎంపీడీఓ కార్యాలయం నుంచి మండల చౌరస్తా వరకు నిరసన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. కార్మికుల సమ్మె 6వ రోజుకు చేరుకుందని అధికారులు సర్పంచ్‌లు, కార్యదర్శులతో కార్మికులపై ఒత్తిడి తీసుకోస్తున్నారన్నారు. కార్యక్రమంలో తెలంగాణ గ్రామపంచాతీయ ఉద్యోగుల కార్మిక సంఘం మండల అధ్యక్ష, కార్యదర్శులు కంచర్ల జానయ్య, పాలడుగు చంద్రయ్య, నాయకులు పల్లె పీరయ్య, వెంకటమ్మ, పద్మ, పి.చంద్రయ్య, నాగయ్య, సైదులు, వెంకన్న పాల్గొన్నారు.

పెండింగ్ బిల్లులు విడుదల చేయాలి



నల్లగొండ రూరల్ : నిరసన వ్యక్తం చేస్తున్న మధ్యాహ్న భోజన కార్మికులు

నల్లగొండ రూరల్ : మధ్యాహ్న భోజన కార్మికులకు పెండింగ్‌లో ఉన్న బిల్లులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ మంగళవారం స్థానిక మండల విద్యాధికారి కార్యాలయం ఎదుట మధ్యాహ్న భోజన కార్మికులు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా కార్యదర్శి పోలే సత్యనారాయణ మాట్లాడుతూ.. పాఠశాలలకు ఇప్పుడు ఇస్తున్న మెనూ చార్జీలు సరిపోవని, కొత్తగా ఇచ్చే మెనూతో మరింత ఆర్థిక ఇబ్బందులకు గురవుతారని తెలిపారు. కార్యక్రమంలో యూనియన్ జిల్లా సహాయ కార్యదర్శి అల్లి అనురాధ, అండాలు, నాగలక్ష్మి, పద్మ, సైదమ్మ, ఎల్లమ్మ, తదితరులు పాల్గొన్నారు.

రామగిరి(నల్లగొండ) : మధ్యాహ్న భోజన కార్మికులకు పెండింగ్‌లో ఉన్న 4నెలల బిల్లులను తక్షణమే చెల్లించాలని సీఐటీయూ తిప్పర్తి మండల కన్వీనర్ భీమగాని గణేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం తిప్పర్తి మండల కేంద్రంలోని ఎంఈఓ కార్యాలయం నుంచి తహసీల్దార్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించి ధర్నా చేశారు. కార్మికుల సమస్యలను పరిష్కరించకుంటే జూలై 15 తర్వాత ఎప్పుడైనా నిరవధిక సమ్మెలోకి వెళ్లడానికి వెనకాడమని హెచ్చరించారు. కార్యక్రమంలో యూనియన్ అధ్యక్ష, కార్యదర్శులు పోలగోని యాదమ్మ, కిన్నెర సైదమ్మ, సిరసవాడ ఉమా, రూతమ్మ, పద్మ, కౌసల్య, అనసూయ, వెంకటమ్మ, రేణుకా, ఎల్లమ్మ, మంగమ్మ, సత్తమ్మ పాల్గొన్నారు.

కట్టంగూర్ : పెండింగ్‌లో ఉన్న మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యుడు పెంజర్ల సైదులు డిమాండ్ చేశారు. మంగళవారం మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం ఎదుట మధ్యాహ్న భోజన కార్మికులు చేపట్టిన సమ్మెలో ఆయన పాల్గొని మాట్లాడారు. కార్మికులకు కనీసం వేతనం, పెండింగ్‌లో ఉన్న వేతనాలు విడుదల చేయాలని, ప్రమాద బీమా, పీఎఫ్, ఈఎస్‌ఐ సౌకర్యం కల్పించాలని కోరారు. కార్యక్రమంలో సీఐటీయూ మండల కమిటీ సభ్యుడు గుడుగుంట్ల రామకృష్ణ, మధ్యాహ్న భోజన కార్మిక సంఘం మండల అధ్యక్ష, కార్యదర్శులు మాచర్ల యాదమ్మ, కంకణాల శోభారాణి, విజయ, నాగమ్మ ఉన్నారు.

ఉపాధ్యాయ బదిలీలు, పదోన్నతులు చేపట్టాలి

నకిరేకల్ : ఉపాధ్యాయ బదిలీలు, పదోన్నతులు వెంటనే చేపట్టాలని టీఎస్ యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి యాట మదుసూధన్‌రెడ్డి కోరారు. పట్టణంలోని జెడ్పీ పాఠశాలలో మంగళవారం యూటీఎఫ్ మండల శాఖ ఆధ్వర్యంలో సంఘం సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలన్నారు. ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వ నిర్లక్ష్యం తగదన్నారు. కార్యక్రమంలో సంఘం మండల అధ్యక్ష, కార్యదర్శులు టి.నర్సింహామూర్తి, శ్రీనివాస్, చింతమళ్ల వరలక్ష్మి, జిల్లా ప్రతినిధులు తిరుమలయ్య, సైదమ్మ, పద్మలత, సౌజత, సరిత, రవీందర్, భద్రయ్య, నగేష్, శంకరయ్య, రమేష్, బాలాజీ పాల్గొన్నారు.



సభ్యత్వం అందజేస్తున్న సంఘం నాయకులు

సంక్షిప్త సమాచారం

రేపు కమ్యూనిటీహాల్ పనులకు భూమిపూజ

నల్లగొండ టౌన్ : పట్టణంలోని మునుగోడు రోడ్డులో గల రూరల్ పోలీస్‌స్టేషన్ సమీపంలో నిర్మించనున్న మహాత్మాజ్యోతిబా పూలే బీసీ కమ్యూనిటీ హాల్ నిర్మాణ పనులకు రేపు (గురువారం) ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి భూమి పూజ చేయనున్నట్లు బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు చక్రహరి రామరాజు మంగళవారం ప్రకటనలో తెలిపారు.

విద్యార్థులకు నోట్‌పుస్తకాలు అందజేయాలి

నల్లగొండ టౌన్ : బీసీ వసతిగృహాలలో చదువుకుంటున్న విద్యార్థులకు వెంటనే నోట్‌పుస్తకాలను అందజేయాలని జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి అఫ్సర్‌ఖాన్‌కు ఎస్‌ఎఫ్‌ఐ విద్యార్థి సంఘం నాయకులు మంగళవారం వినతిపత్రం అందజేశారు. వినతిపత్రం అందజేసిన వారిలో సంఘం జిల్లా అధ్యక్షుడు ఆకారపు నరేష్, కార్యదర్శి ఖమ్మంపాటి శంకర్ తదితరులు ఉన్నారు.

దరఖాస్తుల ఆహ్వానం

కనగల్ : ఓపెన్ స్కూల్‌లో పదోతరగతి ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు కనగల్ ఉన్నత పాఠశాల హెచ్‌ఎం కాడింగు శేఖర్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 10నుంచి ఆగస్టు 10వతేదీ వరకు ఎటువంటి అపరాధ రుసుము లేకుండా ఆడ్మిషన్ పొందవచ్చన్నారు. వివరాలకు 94926 08316ను సంప్రదించాలన్నారు.

కట్టంగూర్ : ఓపెన్‌స్కూల్‌లో 2023–24 విద్యా సంవత్సరంలో ఓపెన్ టెన్త్, ఇంటర్‌లో ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు కట్టంగూర్ ఉన్నత పాఠశాల హెచ్‌ఎం ఆర్.జ్యోతి మంగళవారం తెలిపారు.

మట్టి తవ్వకాలపై చర్యలు తీసుకోవాలి

చండూరు : మండలంలోని పులాయికుంట చెరువులో అక్రమంగా మట్టి తవ్వకాలు చేపట్టిన వారిపై చర్యలు తీసుకోవాలని యువజన సంఘం నాయకుడు ప్రభాకర్ డిమాండ్ చేశారు. మంగళవారం స్థానికంగా ఆయన విలేకరులతో మాట్లాడారు.

కొనసాగుతున్న రైతుల రిలే దీక్ష

మర్రిగూడ : మండల కేంద్రంలోని పీఏసీఎస్ కొనుగోలు కేంద్రం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోళ్లలో తరుగు పేరుతో అధిక కోతలు విధించారని రైతులు చేపట్టిన రిలే నిరాహార దీక్ష మంగళవారం 7వ రోజుకు చేరుకుంది. అధికారులు తమకు న్యాయం చేయడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో రైతులు పాల్గొన్నారు.

సదస్సును జయప్రదం చేయాలి

శాలిగౌరారం : 'ఉపాధిహామీ చట్టం-వ్యవసాయ కార్మికుల స్థితిగతులు'అనే అంశంపై నాగార్జునసాగర్‌లో ఈనెల 18న నిర్వహించనున్న జాతీయ సదస్సును విజయవంతం చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి నారి అయిలయ్య అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని సీపీఎం పార్టీ కార్యాలయంలో వ్యవసాయ కార్మిక సంఘం మండల కమిటీ ముఖ్య నాయకుల సమీక్షా సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శి చలకాని మల్లయ్య, నాయకులు బుచ్చిరాములు, ఆంజనేయులు, వెంకన్న, రాములు, శ్రీను పాల్గొన్నారు.

ఉపాధ్యాయులకు అభినందన

రామగిరి(నల్లగొండ) : తిప్పర్తి మండలంలోని ఇండ్లూరు ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులను బీజేవైఎం నాయకులు అభినందించారు. మధ్యాహ్న భోజన కార్మికులు సమ్మె చేస్తుండడంతో విద్యార్థులకు ఇబ్బందులు కలగకుండా ఉపాధ్యాయులు మధ్యాహ్నం భోజనం వండడంతో పాటు స్వయంగా వడ్డించడం పట్ల వారు అభినందించారు. కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు గుండా వినయ్‌కుమార్, ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షుడు కొండ భవానీప్రసాద్, నరేందర్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, సాయికుమార్, రాజు ఉన్నారు.

అక్రమంగా ఇసుక రవాణా చేస్తే చర్యలు

కనగల్ : అక్రమంగా ఇసుకను రవాణా చేస్తే కఠిన చర్యలు తప్పవని ఎస్ఐ నర్రా అంతిరెడ్డి అన్నారు. మంగళవారం కనగల్ గ్రామానికి చెందిన ముద్దం నాగరాజు అనుమతులు లేకుండా కనగల్ వాగు నుంచి అక్రమంగా ఇసుకను రవాణా చేస్తుండగా కేసు నమోదు చేసి సీజ్ చేసినట్లు ఆయన తెలిపారు.

రూ.లక్ష రుణమాఫీ చేయాలి

నల్లగొండ టూటౌన్ : రైతులందరికీ సీఎం కేసీఆర్ రూ.లక్ష రుణమాఫీని వెంటనే వడ్డీతో సహ చేయాలని బీజేపీ కిసాన్ మోర్చా నాయకులు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా మంగళవారం కలెక్టర్ కార్యాలయంలో ఏఓ మోతిలాల్‌కు వినతిపత్రం అందజేశారు. అనంతరం పార్టీ కిసాన్ మోర్చా జాతీయ కార్యవర్గ సభ్యుడు గోలి మధుసూదన్ రెడ్డి మాట్లాడారు. వానాకాలం సీజన్ ప్రారంభమైనందున వెంటనే రైతులకు రుణమాఫీ చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో దాసోజు యాదగిరాచారి, పకీరు మోహన్‌రెడ్డి, లింగస్వామి, అనిల్‌కుమార్ పాల్గొన్నారు.

పాఠశాలల సందర్శన

చిట్యాల : మండలంలోని ఆరెగూడెం యూపీఎస్, బోయగుబ్బ, వట్టిమర్తి గ్రామాలలోని ప్రాథమిక పాఠశాలలను మంగళవారం పాఠనోత్సవ కార్యక్రమ రాష్ట్ర పరిశీలకుడు మాదగోని శంకయ్య సందర్శించారు. ఆయా పాఠశాలల్లోని తరగతుల గదుల్లోకి వెళ్లిన ఆయన విద్యార్థుల పుస్తక పఠనం తీరును పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు గుణితాలు, తెలుగు, హిందీ అక్షరమాలను బాగా చదవాలని సూచించారు. కార్యక్రమాలలో హెచ్‌ఎంలు కత్తుల ఉదయభాను, కోమటిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, ఉపాధ్యాయులు హేమలత, విజయసారధి, జంబ్యునీసాబేగం తదితరులు పాల్గొన్నారు.

హరితహారం లక్ష్యాన్ని పూర్తిచేయాలి

నార్కట్‌పల్లి : మండలంలోని అన్ని గ్రామపంచాయతీల్లో హరితహారం లక్ష్యాన్ని పూర్తి చేసి పచ్చదనాన్ని పెంచాలని ఎంపీపీ సూదిరెడ్డి నరేందర్‌రెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని ఎంపీడీఓ కార్యాలయ సమావేశ మందిరంలో పంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్, టెక్నికల్ అసిస్టెంట్లతో సమీక్ష సమావేశం ఏర్పాటు నిర్వహించి ఆయన మాట్లాడారు. సమావేశంలో డీఆర్‌డీఏ నల్లగొండ క్లస్టర్ ఏపీడీ ఉపేందర్‌రెడ్డి, ఎంపీడీఓ యాదగిరిగౌడ్, ఎంపీఓ సత్యనారాయణ తదితరులు ఉన్నారు.

ఆర్థికసాయం అందజేత

చండూరు(గట్టుప్పల్) : గట్టుప్పల్ మండలంలోని శేరిగూడెం గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకుడు కావలి శంకర్ ఇటీవల జరిగిన ప్రమాదంలో గాయపడ్డాడు. దీంతో ఆ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చల్లమల్ల కృష్ణారెడ్డి పంపిన రూ.25వేల నగదును పార్టీ మండల అధ్యక్షుడు సత్యనారాయణ, ఉపాధ్యక్షుడు రమేష్ మంగళవారం అందజేశారు.